

# ఆశీర్వదించి గెలిపించండి

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. పైడి శ్రీధర్ గుప్తా

నర్సాపూర్ ఫిబ్రవరి 2 (సిరి న్యూస్) : మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా ప్రచారం సోమవారం జోరుగా సాగుతుంది మంచి సేవ దృక్పథం గలవాడు ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడంలో పేదవారికి సహాయం చేయడంలో ముందుండే వ్యక్తి శ్రీధర్ గుప్తా అంటారు ఆయన మాట్లాడుతూ 9వ వార్డు ఓటర్లు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారని నేను ఎప్పటికీ వారికి అందుబాటులో ఉంటాను వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అన్నారు ఓటర్లు చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## 12వ వార్డులో పుట్టి విజయలక్ష్మి యాదగిరికి

# నీరాజనాలు

### బీఆర్ ఎస్ తోనే సంక్షేమం అభివృద్ధి అని ఇంటింటి ప్రచారం

**రామాయంపేట ,జనవరి 2 (సిరి న్యూస్) :** గతంలో రామాయంపేట ఎంపీపీగా, మున్సి పల్ వైస్ చైర్మన్ గా అన్ని వర్గాల ప్రజల పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న పుట్టి విజయలక్ష్మి యాదగిరి ప్రస్తుతం 12 వ వార్డులో ప్రచారం ప్రారంభించారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేట మున్సిపాలిటీకి కౌన్సిలర్ గా ఆమె పోటీ చేస్తు న్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తో కలిసి నిర్వహించిన ప్రచారంలో ప్రజలు ఆమెకు బ్రహ్మ రథం పట్టారు. పుట్టి విజయలక్ష్మి జిందాబాద్, తమ ఓటు బిఆర్ఎస్ పార్టీకి అంటూ వారు మద్దతు పలికారు. వీరి ప్రచారానికి మంచి స్పందన లభించింది. మరో మారు తనను గెలిపిస్తే 12 వ వార్డులో ఉన్న సమస్యలన్నీ దశల వారిగా పరిష్కరిస్తానని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి పుట్టి విజయలక్ష్మి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రామాయంపేట మాజీ ఎంపీపీగా రెండుసార్లు, మున్సిపల్ వైస్ చైర్మ న్ గా ఒకసారి ఆమె పదవిలో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డ మహిళగా పేరు సంపాదించుకున్నారు. అప్పుడు సంపాదించుకున్న మంచి పేరు ప్రస్తుతం జరిగే ఎన్నిక ల్లో ఆమెకు కలిసి వస్తున్నట్లు తెలుస్తుంది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.